# ఆదిలాబాద్ వార్త



అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

మంగళవారం 20, జూన్ 2023 | 8 పేజీలు


## ప్రాణవాయువును అందించే చెట్లను కాపాడుకోవాలి



2 లో..

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:* పచ్చని చెట్లు- ప్రగతికి మెట్లని, అలాంటి జీవకోటికి ప్రాణవాయువును అందించే చెట్లను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అటవీ, గ్రామీణా భివృద్ధి, నీటి పారుదల శాఖల ఆధ్వర్యంలో మావల హరితవనం, ఆదిలాబాధ్ గ్రామీణ మండలం చాందా(టి) గ్రామ శివారులో వేరు వేరుగా నిర్వహించిన హరిత దినోత్సవ కార్యక్రమాలలో స్థానిక ఎమ్మెల్యే జోగురామన్నతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.



వివరాలు 2 లో..

## బాసర ఆర్‌జేకెయూటి వద్ద....
# ఉద్రిక్తత

- తల్లిదండ్రులను యూనివర్సిటిలోకి అనుమతించని పోలీసులు
- యూనివర్సిటీ అధికారులపై సిబ్బందిపై సర్వత్రా నిరసన

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

నిర్మల్ జిల్లా బాసర ట్రిపుల్ ఐటీలో పియూసి రెండవ సంవత్సరం పరీక్షలు పూర్తైయ్యాయని సోమవారం విద్యార్థులను తీసుకెళ్లడానకి వచ్చిన తల్లిదండ్రులను లోపలికి అనుమతిని ఇవ్వలేదు. తల్లిదండ్రులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. వారికి మద్దతుగా అదే సమయంలో యూనివర్సిటి వద్దకు చేరుకున్న రాష్ట్ర బిజేపి మోర్చా అధ్యక్షురాలు గీత మూర్తి, బిజేపి నాయకులు భారీకేడ్లను తోసుకొని యూనివర్సిటిలోకి వెళ్లేందుకు ప్రయత్నించగా మహిళా పోలీసులు అడ్డుకున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రెండు రోజుల వ్యవధిలో ఇద్దరు విద్యార్థినిలు మృతి చెందిన ప్రభుత్వం స్పందించక పోవడం సిగ్గుచేటని విమర్శించారు. పోలీసులు ఉన్నది విద్యార్థులకు కాపలాగానా లేకపోతే అరెస్టులు చెయ్యడానికా అని ప్రశ్నించారు. యూనివర్సిటి విద్యార్థులు సమస్యలను పరిష్కా రించాలని ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. యువ మోర్చా నాయకురాలిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షురాలు అలివేలు మంగ, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షు రాలు రజిని వైద్య, జిల్లా మహిళా ఉపాధ్యక్షు రాలు సామ భూలక్ష్మీ, జిల్లా ప్రధాన కార్యదర్శులు సామ రాజేశ్వర్ రెడ్డి, మెడిసిమ్మె రాజు, బాసర మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి, కిషన్, మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలేటి లింగా రెడ్డి పాల్గొ న్నారు.

# ఇల్లు కట్టా.. పెళ్లి చేశా



2లో...

- దుమారం లేపుతున్న ఎంపీ వ్యాఖ్యలు
- నేను నిజాయితీ పరుడనని చెప్పుకునే ప్రయత్నం

**-ఎంపీ ల్యాండ్స్ నిధుల వాడకంపై ఎంపీ సోయం బాపూరావు సంచలనం**

*అదిలాబాద్, ప్రభాతవార్త :* ఎంపీ ల్యాండ్ నిధుల వినియోగంపై బీజేపీ ఎంపీ సోయం బాపురావు చేసిన వ్యాఖ్యలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి. ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయంగా దుమారాన్ని రేపుతున్నాయి. తాజాగా కేంద్రం మంజూ రు చేసిన ఐదు కోట్ల నిధుల కేటా యింపుపై ఇటీవల పార్టీ కౌన్సిలర్లు, ఎంపీటీసీలతో తన నివాసంలో సోయం బాపురావు అంతర్గత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తొలి రెండు విడతల్లో కేటాయించిన నిధులను పార్టీ శ్రేణులకు కేటాయించ లేకపోయానని ఎంపీ సోయం తెలిపారు.

## సేంద్రియ సాగు
# లాభాలు బాగు

**జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి**



*కడెం, ప్రభాతవార్త :* తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం నిర్మల్ జిల్లా కడెం మండలంలోని నచ్చన్ ఎల్లాపూర్ గ్రామంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఐదు అంచల ప్రకృతి వ్యవసాయం పట్ల రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి హాజరై మాట్లాడారు. రైతులు సేంద్రియ వ్యవసాయం పట్ల దృష్టి సారించాలని సూచించారు. సేంద్రియ వ్యవసాయం సాగు దారులకు వ్యవసాయ అధికారులు నిరంతరం సలహాలు, సూచనలు అందిస్తారన్నారు.

2లో...

## జిల్లాలో..... 125.84 కోట్ల రూపాయలతో
# అటవీ కార్యక్రమాలు

**-జిల్లా అటవీశాఖ అధికారి శివ్ఆశిష్ సింగ్**

**-బెల్లంపల్లిలో అర్బన్ ఫారెస్ట్ పార్కు ఏర్పాటుకు చర్యలు**



*బెల్లంపల్లి, ప్రభాతవార్త*

జిల్లాలో 125 కోట్ల రూపాయలతో అటవీ కార్యక్రమాలు చేపట్టినట్లు జిల్లా అటవీశాఖ అధికారి శివ్ఆశిష్ సింగ్ తెలిపారు. సోమవారం రోజున బెల్లంపల్లి పట్టణంలోని కుంటరాములు బస్తీలోని సెంట్రల్ నర్సరీలో హరితోత్సవం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మున్సిపల్ చైర్‌పర్సనన జక్కుల శ్వేత ఫారెస్ట్ డివిజినల్ అధికారి వినయ్ కుమార్ సాహు, రేంజ్ అధికారి ఏ.సుభాష్‌లతో కలిసి శివ్ ఆశిష్ సింగ్ మొక్కలు నాటారు.

## భవిష్యత్ తరాల కోసం తెలంగాణకు
# హరితహారం

2 లో..

2లో...



**జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ,ప్రభాతవార్త :* భవిష్యత్ తరాల కోసం ప్రభుత్వం తెలంగాణకు హరితహారం కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మొక్కలు నాటి సంరక్షించి అటవీ శాతాన్ని పెంచడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ప్రతీ ఒక్కరి బాధ్యత

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

**మొదటి పేజీ తరువాయి :** పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ప్రతీ ఒక్కరి బాధ్యత అని జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవల్లో భాగంగా సోమవారం రోజు హరితోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్ జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని, భావితరాలకు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని మొక్కలు నాటడం అలవాటుగా చేసుకోవాలని సూచి ంచారు. స్వచ్ఛమైన ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటుచేయడం గురించి మొక్కలు



నాటడం జరిగిందన్నారు. ప్రభుత్వం సూచించిన విధంగా ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని తెలిపారు. నాటిన ప్రతీ మొక్కను కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. భావి తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించే ందుకుగాను ప్రతీ ఒక్కరూ మొక్కలను నాటడం తమవంతు బాధ్యతగా గుర్తించాల్సిన అవసరం ఉందని, రాబోవు తరాలకు స్వచ్ఛమైన ఆక్సిజన్ అందిం చాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం గత 10 సంవత్సరాల నుంచి హరిత హారం కార్యక్రమంలో మొక్కలు నాటడం పెద్ద ఎత్తున జరుగు తుందని తెలిపారు. ఈ కార్య క్రమంలో డిసిఆర్‌బి డీఎస్పీ రవీంధ ర్‌రెడ్డి, నిర్మల్ డీఎస్పీ జీవన్‌రెడ్డి, ఎస్బి ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్ పెక్టర్ రమేష్, రామకృష్ణ, ఆర్ ఎస్ఐలు, జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో 125.84 కోట్ల రూపాయలతో అటవీ కార్యక్రమాలు

బెల్లంపల్లి, ప్రభాతవార్త

**మొదటి పేజీ తరువాయి :** జిల్లాలో 125 కోట్ల రూపాయలతో అటవీ కార్యక్రమాలు చేపట్టినట్లు జిల్లా అటవీశాఖ అధికారి శివ్‌ఆశిష్ సింగ్ తెలిపారు. సోమవారం రోజున బెల్లంపల్లి పట్టణంలోని కుంటరాములు బస్తీలోని సెంట్రల్ నర్సరీలో హరితోత్సవం సంద ర్భంగా స్థానిక ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మున్సిపల్ చైర్‌పర్సనన జక్కుల శ్వేత ఫారెస్ట్ డివిజినల్ అధికారి వినయ్ కుమార్ సాహు, రేంజ్ అధికారి ఏ.సుభాష్‌లతో కలిసి శివ్ ఆశిష్ సింగ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డిఎఫ్‌వో మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో అర్బన్ ఫారెస్ట్ పార్కును ఏర్పాటు చేసేందుకు తక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ తీసుకున్న నిర్ణయం ప్రకారం దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో హరితహారం ద్వారా ఏడు శాతం అడవులు అభివృద్ధి అయ్యాయని పేర్కొన్నారు. జిల్లా విస్తీరణం 9లక్షల 92467 ఎకరాలు అని మొత్తంగా 4లక్షల 16వేల 46 హెక్టార్లలో జిల్లా విస్తరించి ఉందన్నారు. జిల్లాలో 4లక్షల 36 వేల 607 ఎకరాల్లో, 1లక్ష 76 వేల 692 హెక్టార్లలో అంటే 44శాతం అటవీ విస్తరించి ఉందన్నారు. 2015 నుంచి ఇప్పటివరకు హరిత హారం కార్యక్రమంలో 1.70 కోట్ల మొక్కలు నాటినట్లు ఆయన ే ప ం ర ్ క ొ న ా న ్ ర ు . ఎమెన్యూప్లాంటేషన్ 78



కిలో మీటర్లు, అటవీ రక్షణ కింద ట్రెంచ్‌లు, కందకాలు 647 కిలోమీటర్లలో నీటి నిల్వ కుంటలు 2.393, చెక్: డ్యాములు 127 నిర్మించ నట్లు ఆయన పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం ప్రకారం బెల్లంపల్లి నియోజకవర్గంలో అటవీశాఖ లక్షలాది మొక్కలు నాటి పచ్చదనం అభివృద్ధికి కృషి చేసినట్లు తెలిపారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో వేమనపల్లి నాగారం అటవీ ప్రాంతంలో 3కోట్ల రూపా యలతో రోడ్డు నిర్మించేందుకు ముఖ్య మంత్రి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రావెల్ రోడ్డు ఏర్పాటుకు డిఎఫ్‌వో అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఇతర చోట్ల కూడా రోడ్ల నిర్మాణినికి అటవీశాఖ అనుమతిచ్చేలా చూడాలని డిఎఫ్‌వోను ఎమ్మెల్యే కోరారు. హరితహారం పై బెల్లంపల్లి డివిజన్‌లోని వివిధ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, డ్రాయింగ్ పోటీల్లో విజేతలైన వారికి ఎమ్మెల్యే విఎఫ్‌వోలు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్ తొంగల సత్యఆనరాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, 13వ వార్డు కౌన్సిలర్ బండి ప్రభాకర్ యాదవ్, డిప్యూటి ఫారెస్ట్ రేంజ్ అధికారి గౌరీ శంకర్, ఎఫ్ఎస్ఓలు శ్రీనివాస్, ప్రభాకర్ రావు, మున్సిపల్ కౌన్సిలర్ గోసిక రమేష్, బిఆర్ఎస్ నాయకులు నెల్లి రమేషన, జక్కుల శ్రీధర్, అటవీశాఖ అధికారులు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇల్లు కట్టా.. పెళ్లి చేశా

అదిలాబాద్, ప్రభాతవార్త :



**మొదటి పేజీ తరువాయి :** ఈ క్రమంలోనే ఆ నిధులపై వచ్చిన కమిషన్‌లతో ఇంటి నిర్మాణంతో పాటు కొడుకు పెళ్లి చేసినట్లుగా చెప్పుకొచ్చారు. ఇక గతంలో ఉన్న ఎంపీలు మొత్తం నిధులు అమ్ముకున్నారని దుయ్యబట్టారు. ఇప్పుడు వచ్చిన నిధుల్లో పైసా తనకు ఇవ్వనక్కర్లేదని, ఎన్నికల్లో పార్టీకి ప్రయోజనకం కలిగేలా పనులు చేయాలని సోయం బాపురావు పిలుపునిచ్చారు. కాగా ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ విషయంపై తాజాగా సోయం బాపురావు స్పందించారు.ఈ వ్యాఖ్యలు తప్పని ఆయన కొట్టిపారేశారు. తన వ్యాఖ్యలను వక్రీకరించారని అన్నారు. తాను నిధుల దుర్వినియోగానికి పాల్పడలేదని స్పష్టం చేశారు. తాను ఎంపీల్యాడ్స్ దుర్వినియోగం చేసినట్లు రుజువు చేస్తే తాను తన ఎంపీ పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. తనపై కుట్ర పూరితంగానే ఇలాంటివి ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. కొంత ఎంపీ నిధులను వాడుకొని ఇళ్లు కట్టుకున్నా. ఎంపీ ల్యాడ్స్ నిధులతోనే కుమారుడి పెళ్లి చేశాను. నిధులు వాడుకోవడం తప్పా? గతంలో ఉన్న ఎంపీల మాదిరిగా నిధుల గోల్‌మాల్‌కు పాల్పడలేదు. అభివృద్ధి కోసం మీకు నిధులు పంచకపోవడం వాస్తవమే. ఒక ఎంపీగా సొంత ఇల్లు లేకపోతే గౌరవం ఉండదనే ఎంపీ నిధులను వినియోగించుకుని ఇల్లు నిర్మించుకున్నాను అంటూ ఎంపీ సోయం బాపూరావు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అయ్యాయి. దీంతో ఆయనపై విమర్శలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే ఆయన క్లారిటీ ఇచ్చారు.

# భవిష్యత్ తరాల కోసం తెలంగాణకు హరితహారం

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ,ప్రభాతవార్త :

**మొదటి పేజీ తరువాయి :** గత 9 సంవత్సరాల పాలనలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్య క్రమాలు, సాధించిన విసయాలను ప్రజలందరికి తెలియజేసేందుకు ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన తెలంగాన ఆవతరణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రజలందరూ కలిసి రావాలని తెలిపారు. అనంతరం అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన , చిత్రలేఖనం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుముతులు అందజేశారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్, వెదురు బొగులతో తయారు చేసిన ఉత్పత్తులను , పరికరాలను ప్రదర్శించారు. అనంతరం అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ద్విచక్ర వాహన ర్యాలీని ప్రారంభించారు. తెలంగాణ సాంస్కృతి సారథి కళాకారులచే తెలంగాణ చరిత్ర, అటవీశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలపై చేసిన ప్రదర్శనలు అందరిని ఆలరించాయి. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అరిగెల నాగేశ్వర్‌రావు, ఎంపిపి మల్లికార్జున్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు అలిబిన్ అహ్మద్, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ గాదవేని మల్లేష్, కాగజ్‌నగర్ అటవీ అధికారి, జిల్లాలోని రేంజ్ అధికారులు, డిప్యూటీ రేంజర్లు, ఎప్ఎస్ఓలు, ఎఫ్‌బిఒఉలు, సంబంధిత అధికారులు,పాల్గొన్నారు.



## ప్రాణవాయువును అందించే
# చెట్లను కాపాడుకోవాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



**మొదటి పేజీ తరువాయి :** పచ్చని చెట్లు- ప్రగతికి మెట్లని, అలాంటి జీవకోటికి ప్రాణవాయువును అందించే చెట్లను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అటవీ, గ్రామీణాభివృద్ధి, నీటి పారుదల శాఖల ఆధ్వర్యంలో మావల హరితవనం, ఆదిలాబాద్ గ్రామీణ మండలం చాందా(టి) గ్రామ శివారులో వేరు వేరుగా నిర్వహించిన హరిత దినోత్సవ కార్యక్రమాలలో స్థానిక ఎమ్మెల్యే జోగురామన్నతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈకార్యక్రమాలలో భాగంగా కలెక్టర్, ఎమ్మెల్యే, జిల్లా అటవీ అధికారి, డీసీసీబీ చైర్మన్, ప్రజాప్రతినిధులు, అధికారులు మొక్కలను నాటి నీరు పోశారు. ఈసందర్భంగా హరితవనంలో ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం జిల్లా అటవీ అధికారి రాజశేఖర్ అటవీ శాఖ ప్రగతి నివేదికను వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైనా తర్వాత ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకం తెలంగాణకు హరితహారం. అందులో భాగంగా సోమవారం ఈ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని హరిత దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు.ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఎంపీపీ రమేశ్, జడ్పీటీసీ అనిత, ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సేంద్రియ సాగు- లాభాలు బాగు

కడెం, ప్రభాతవార్త :



**మొదటి పేజీ తరువాయి :**తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం నిర్మల్ జిల్లా కడెం మండలంలోని నచ్చన్ ఎల్లాపూర్ గ్రామంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఐదు అంచల ప్రకృతి వ్యవసాయం పట్ల రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి హాజరై మాట్లాడారు. రైతులు సేంద్రియ వ్యవసాయం పట్ల దృష్టి సారించాలని సూచించారు. సేంద్రియ వ్యవసాయం సాగుదారులకు వ్యవసాయ అధికారులు నిరంతరం సలహాలు, సూచనలు అందిస్తారన్నారు. ఆవుమూత్రం పేడతో ప్రకృతి సహజసిద్ధమైన ఎరువులను తయారుచేసుకోవడం పట్ల వాటి ఉపయోగాలపట్ల ప్రకృతి వ్యవసాయ నిపుణులు శరత్, వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించారు. అనంతరం కలెక్టర్ వరుణ్‌రెడ్డి పట్టు పరిశ్రమ ముందర మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డివో పిడి విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, ఏపిడి గోవింద్ రావు, ఆత్మ చైర్మెన్ సతీష్, తహసిల్దార్ చిన్నయ్య, ఎంపిడివో వెంకటేశ్వర్లు, ఏవో సంధ్యారాణి, ఎంపివో ఉపేంధర్, మండల పంచాయతీ కార్యదర్శులు ఈజీఎస్, వ్యవసాయ అధికారులు, సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బాసర ఆర్‌జేకెయూటి వద్ద ఉద్రిక్తత, బిజేపి మహిళ మోర్చా నిరసన

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజీ తరువాయి :**యువ మోర్చా నాయకురాలిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వీరి వెంట నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షురాలు అలివెలు మంగ, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు రజిని వైద్య, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు సామ భూలక్ష్మీ, జిల్లా ప్రధాన కార్యదర్శులు సామ రాజేశ్వర్ రెడ్డి, మెడిసిమ్మె రాజు, బాసర మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి, కిషన్, మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలేటి లింగారెడ్డి పాల్గొన్నారు.



# జిల్లాలోని ముదిరాజుల సమస్యలను పరిష్కరించాలని వినతి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లాలోని ముదిరాజ్‌ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం రోజు తెలంగాణ రాష్ట్ర శాసనమండలిలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర శాసనమండలి వైస్ చైర్మెన్ బండ ప్రకాష్ ముదిరాజ్‌ని తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా యువత విభాగం అధ్యక్షులు పాతర్ల హరీష్ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నిర్మల్ జిల్లాలో నెలకొన్న పలు సమస్యలపై చర్చించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పాతర్ల హరీష్ ముదిరాజ్ మాట్లాడుతూ జిల్లాలోని ముదిరాజ్ కుల సంఘ భవనాలకు నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగిందని అన్నారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించి కుల సంఘ భవనాలకు అంచనాబట్టి నిధులు మంజూరు చేస్తామని హామీనివ్వడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుండంపల్లి శ్రీను ముదిరాజ్, రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి అల్లుడు జగన్ ముదిరాజ్‌లను మర్యాద పూర్వకంగా కలిసి, నిర్మల్ జిల్లాలో ముదిరాజ్‌లకు జరుగుతున్నటువంటి, ఎదురవుతున్నటువంటి సమస్యలను వారికి తెలపడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ మండల నాయకులు భీమేష్ ముదిరాజ్, నిర్మల్ పట్టణ నాయకులు మత్తుపల్లి నర్సయ్య ముదిరాజ్ పాల్గొన్నారు

# టి9 టికెట్‌పై ప్రయాణీకులకు అవగాహన కల్పించిన డిపో మేనేజర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



బస్సులో టి9 టికెట్ల గురించి డిపో మేనేజర్ ఎన్.సాయన్న ప్రయాణీకులకు సోమవారం అవగాహన కల్పించారు. ప్రయాణీకులకు మరిన్ని సేవలను విస్తృత పరిచేందుకు ఆర్టీసీ ఎండి సజ్జనార్ ఈ టి9 టికెట్‌కు శ్రీకారం చుట్టారని తెలిపారు. మహిళా ప్రయాణీకులు, వృద్ధులు ఈ అవకాశాన్ని సద్వినియో గపర్చుకోవాలని ఆయన పేర్కొ న్నారు. మీరు వెళ్లే పల్లె వెలుగు బస్సులోనే కండక్టర్ వద్ద టి9 టికెట్ ఉంటుందని, 100 రూపా యలు చెల్లించి ఈ టికెట్ పొందాలని 60 కిలో మీటర్ల వరకు వెళ్లి రావచ్చని ఆయన తెలిపారు. రాను పోను 120 కిలోమీటర్లు ప్రయాణిం చవచ్చని ఆయన పేర్కొన్నారు. ఇలా రోజుకు 20 నుంచి 40 రూపాయల వరకు డబ్బును ఆదా చేసుకోవచ్చన్నారు. ఈ టికెట్ ప్రతీరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఉపయోగ పడుతుందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఐ.రాజశేఖర్, స్టేషన్ మేనేజర్ ఎన్.ఆర్.శేఖర్, సీనియర్ మేనేజర్ జి.ఎస్.నారాయణ, కె.ఎం రెడ్డి, శ్యాంసుందర్ పాల్గొన్నారు.

# కిషన్ నాయక్‌ను పరామర్శించిన జాన్సన్ నాయక్

ఖానాపూర్, ప్రభాతవార్త :



ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిజన నాయకులు ఇరిగేషన్ శాఖ ఉద్యోగి భుక్యా కిషన్ నాయక్‌కి గుండె సంబంధిత శస్త్రచికిత్స జరగగా, సోమవారం రోజున బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ నాయకులు భుక్యా జాన్సన్ నాయక్ హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆయన కోరారు.

# ఉత్తమ ప్రిన్సిపాల్‌గా డా.సుధాకర్

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రేపు విద్యా దినోత్సవంను నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఉన్నత విద్యాశాఖ రాష్ట్రవ్యాప్తంగా ఉత్తమ ప్రిన్సిపాళ్లను ఎంపికచేసింది. అందులో నిర్మల్ జిల్లా నుంచి ఉత్తమ ప్రిన్సిపాల్‌గా జిఆర్‌పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, భైంసా ప్రిన్సిపాల్ డా.ఎం.సుధాకర్ ఎంపికయ్యారు. వీరికి రేపు జిల్లా కేంద్రంలో మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా సన్మానం జరుగును. ఈ సందర్భంగా ఆయనను అధ్యాపకులు అభినందించారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

దండేపల్లి, ప్రభాతవార్త

బావి భారత ప్రధాని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు దండేపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్జిపిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేపట్టిన సాహసోపేతమైన దేశ సమైక్యత కోసం జోడో యాత్ర కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారతదేశం సమైక్యతను కాపాడుటకై చేసిన యాత్ర భారత దేశ ప్రజలను ఆలోచింపజేసి రాబోయే రోజులలో తెలంగాణ రాష్ట్రంతో పాటు భారతదేశంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయంగా మారిందని అన్నారు. మంచిర్యాల నియోజకవర్గంలో కొక్కిరాల సురేఖ ప్రేమ్‌సాగర్ రావు కాంగ్రెస్ పార్టీ కోసం చేస్తున్నటువంటి కృషికి రాబోయే అసెంబ్లి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి రాహుల్ గాంధీకి బహుమనంగా ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి ముత్యాల శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆకుల దుర్గాప్రసాద్, నాగసముద్రం, సర్పంచ్ అన్నవేని ప్రేమల తిరుపతి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కుమ్మరి సత్తన్న, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొలిశెట్టి లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొంగల పవన్ కుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక ఉత్సవాలు విజయవంతం

**-కళాకారులకు బహుమతులను అందజేసిన సినీ కొరియోగ్రాఫర్**

మందమర్రి, ప్రభాతవార్త



మంచిర్యాల వైశ్య భవన్‌లో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యతో టాలెంట్ ఆన్స్ అకాడమీ ఆధ్వర్యంలో దుర్గం పోషం చారిటబుల్ ట్రస్ట్ వివేక వర్ధిని డిగ్రి, పిజీ కళాశాల సహకారంతో కార్యక్రమం అట్టహాసంగా కొనసాగింది. ప్రోగ్రాం నిర్వహకులు సునార్కర్ రాంబాబు ఆధ్వర్యంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన కార్యక్రమంలో వివిధ జిల్లాలకు చెందిన కళాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపొందిన కళాకారులకు సినీ కొరియోగ్రాఫర్ పంబాల మల్లేష్, తెలంగాణ ధూమ్ ధాం వ్యవస్థాపకులు అంతడుపుల నాగరాజు, దుర్గం పోషం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దుర్గం రాజేష్, అకాడమి గౌరవ అధ్యక్షుడు ఉదారి, చంద్రమోహన్ గౌడ్, దుర్గం సిద్దార్థ రాం మూర్తి గెలుపొందిన కళాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమీ గ్రాండ్ మాస్టర్ జూపాక గోపి, అకాడమి సలహాదారు గుడికందుల రమేష్, ఉపాధ్యక్షులు మూడరపు శేఖర్, ఆకారి శిరీష్ పాల్గొన్నారు.

## నిర్మల్ వార్త

# ఘనంగా రాహుల్‌గాంధీ 53వ జన్మదిన వేడుకలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



ఏఐసిసి మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కీలక నేత రాహుల్‌గాంధీ 53వ జన్మదిన వేడుకలను నిర్మల్ జిల్లా కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. దేశానికి కాబోయే ప్రధాని రాహుల్‌గాంధీ అంటూ నినాదాలు చేశారు. ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి, జిల్లా ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భగా కాంగ్రెస్ నాయకులు శ్రీహరిరావు మాట్లాడుతూ రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర ద్వారా కన్యాకుమారి నుంచి జమ్మూ కాశ్మీర్ వరకు పాదయాత్ర చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీహరిరావు, సారంగాపూర్ జడ్పిటిసి రాజేశ్వర్‌రెడ్డి, ఎంబడి రాజేశ్వర్, అర్జుమన్, పోడెల్లి గణేష్, వాజిద్ అహ్మద్, సబాకలీం, అతీక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# గొర్లకొట్టంలో అగ్నిప్రమాదం

ఖానాపూర్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని రాజురా గ్రామంలో రాపెల్లి భీమన్న గొర్ల కొట్టంలో రాత్రి 12 గంటలకు అగ్ని ప్రమాదం సంభవించడం ద్వారా పది గొర్రెలు సజీవ దహనమయ్యాయి అని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనలో ఒక ఎద్దుకు తీవ్ర గాయాలయ్యాయని అన్నారు. అగ్ని ప్రమాదం సంభవించగానే తక్షణమే స్పందించిన అగ్నిమాపక సిబ్బంది 60 గొర్రెలను ఒక ఎద్దును కాపాడారు. సుమారు ఆస్తినష్టం మూడు లక్షల రూపాయలపైన ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. కాపాడిన వాటి ఆస్థి విలువ 15 లక్షల వరకు ఉంటుందని, లేదంటే పెద్ద మొత్తంలో ఆస్థినష్టం జరుగుతుండేదని గ్రామస్థులు పేర్కొన్నారు. జరిగిన నష్టానికి ప్రభుత్వం వెంటనే స్పందించి ఆదుకోవాలని రైతు రాపెల్లి భీమన్న ప్రభుత్వాన్ని, అధికారులను కోరుతున్నాడు.

# నాటిన మొక్కలను సంరక్షించాలి

**ఎంపిపి రామేశ్వర్‌రెడ్డి**

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



భావితరాలకు భవిష్యత్తుతో పాటు మానవాళి మనుగడ కోసం మొక్కలు నాటి సంరక్షించాలని ఎంపిపి రామేశ్వర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర దశాబ్ది ఉత్సవంలో భాగంగా నిర్మల్ రూరల్ మండలంలోని న్యూ పోచంపాడ్ గ్రామంలోని బృహత్ పల్లె ప్రకృతి వనంలో సోమవారం హరితోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. మొక్కలు నాటారు. రాష్ట్రంలో పచ్చదనం పెంపునకు సీఎం కేసీఆర్ వినూత్నంగా చేపట్టిన తెలంగాణకు హరితహారం కార్యక్రమం అద్భుత ఫలితాలనిచ్చిందన్నారు.

# శ్రీ వనం రిసార్ట్స్ అండ్ ఫామ్ ల్యాండ్‌పై చర్యలు

**-ఈ వెంచర్‌కి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేవు**
**-దళారుల మాయమాటలు నమ్మి మోసపోవద్దు**
**-బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఎం.వి.గుణ**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం వెంకటాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని లేమూరు శివారులో గల శ్రీవనం రిసార్ట్స్ ఫామ్ ల్యాండ్ పైన చర్యలు తీసుకోవాలని బిఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కలెక్టరేట్‌లో ఏవోకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బిఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎం.వి గుణ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ భూములు, చెరువులు, అసైన్డ్ భూములు అధికార పార్టీ నాయకులు కబ్జా చేసి అనుమతులు లేకున్నా అక్రమం వెంచర్‌లు చేసి ప్రజలను మోసం చేసి ప్రభుత్వ ఆస్తులు కాజేసే కుట్ర జరుగుతుందని శ్రీవనం రిసార్ట్స్ అండ్ ల్యాండ్‌కు ఎలాంటి అనుమతులు లేకున్నా కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఏజెంట్స్‌ని నియమించుకొని ఈ శ్రీవనం రిసార్ట్స్ ఫామ్ అండ్ ల్యాండ్‌లో శ్రీగంధం, ఎర్రచందనం మొక్కలు పెంచుతాం అనే బూటకపు మాటలతో ప్రజలను మోసం చేస్తున్నారు. ప్రతి ఆదివారం ఈ రిసార్ట్స్‌లో ప్రజలని ఆహ్వానించి రకరకాల విందు, వినోదాలతో ప్రజలను మభ్యపెట్టి తప్పుదోవ పట్టిస్తూ ఈ దందా కొనసాగిస్తున్నారు. డిటిసిపి అప్రూవల్ గాని నాలా కన్వర్షన్‌గాని గ్రామపంచాయతీ నుండి పర్మిషన్లు గాని లేవు అదేకాకుండా ఈ రిసార్ట్‌లో ప్రభుత్వ అసైన్డ్ భూమి సుమారుగా 20 ఎకరాలు ఉందని ఆరోపించారు. కావున ఇట్టి శ్రీవనం రిసార్ట్ ఫామ్ ల్యాండ్ పైన విచారణ జరిపించి రియల్ వ్యాపారుల నుండి ప్రజలను మోసపోకుండా చూడాలని, అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు పోరాటం చేస్తామని తెలియజేశారు. ప్రజలు మోసాన్ని గమనించి శ్రీవనం రిసార్ట్ అండ్ ఫామ్ ల్యాండ్‌లో ప్లాట్లు కొనవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జోనల్ మహిళా కన్వీనర్ మద్దెల భవాని, బిఎస్పీ మాజీ జిల్లా అధ్యక్షుడు జాగిరి రాజేష్, జిల్లా మహిళా కన్వీనర్ బోడ్డు వినోద, జిల్లా ఉపాధ్యక్షులు నల్ల సందీప్ రెడ్డి, మందమర్రి మండల మహిళా కన్వీనర్ అసంపల్లి రమ, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలి

**-సంస్థ పరిరక్షణ బిఆర్ఎస్‌తోనే సాధ్యం**
**-సింగరేణిలో మితిమీరిన రాజకీయ జోక్యం**
**-ఇంచార్జి కోల్ సెక్రటరీ కొత్తకాపు లక్ష్మారెడ్డి**

నస్పూర్, ప్రభాతవార్త

సింగరేణి గుర్తింపు సంఘం కాలపరిమితి 2సంవత్సరాలు పూర్తి అయినప్పటికి తెలంగాణ బోగ్గు గని కార్మిక సంఘం కొనసాగడం సరికాదని, సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు తక్షణమే నిర్వహించాలని బిఎంఎస్ కోల్ సెక్టార్ ఇంచార్జి, జెబిసిసిఐ సభ్యులు కొత్తకాపు లక్ష్మారెడ్డి డిమాండన చేశారు. సోమవారం నస్పూర్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతూ సింగరేణిలో రాజకీయ జోక్యం మితిమీరి పోతుందని, రాష్ట్ర ప్రభుత్వం సింగ రేణికి చెల్లించాల్సిన బకాయిలు ఇవ్వా లన్నారు. కార్మిక సంఘాలు అభ్యం తరం తెలిపిన సేఫ్టీ మీటింగ్‌కు టిబి జికెఎస్‌ను పిల వడం ఏంటని, అన్ని యూనియన్లను త ప్పనిసరిగా సేఫ్టీ మి టింగ్‌కు పిలు వల న్నారు. ఎన్నికల వా యిదాకు ప్రభుత్వం ప్ర యత్నాలు చేస్తుం దని ఇందుకు యాజ మాన్యం కూడా సహక రిస్తుందని అన్నారు. అన్ని కార్మి క సంఘ్మాల సహకారంతో కార్మికులకు మేలు జరిగేలా వేజ్ బోర్డు అగ్రిమెంట్ జరిగిందని, సిఎంపిఎఫ్ కూడా డిసెంబర్ వరకు ఆన్ లైన్ అవుతుందని తెలిపారు. కార్మికుల సమస్యలపై బిఎంఎస్ నిరంతరం పోరాడు తుందన్నారు. యాజమాన్యంకు ఉత్పత్తి పై ఉన్న శ్రద్ధ కార్మికుల రక్షణపై లేదన్నారు. సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులుకు హైపర్ కమిటీ వేతనాలు చెల్లించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు ఈపీఎఫ్ బదులుగా సిఎంపిఎఫ్ చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎబికెఎంఎస్/బిఎంఎస్ కమిటీ సభ్యులు మంద రమకాంత్,పులి రాజారెడ్డి, అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం రమేష్, జనరల్ సెక్రటరీ రంగ పవన్ కుమార్, కాశెట్టి నాగేశ్వర్ రావు, కాదాసి భీమయ్య, ఏరియా సెక్రటరి నతాడి శ్రీధర్ రెడ్డి, పంచెర్పుల నరేష్, గోపతి సందీప్ తదితరులు పాల్గొన్నారు.




# త్రైత సిద్ధాంత హిందూ ధర్మ ప్రచారం

**-సర్వమత సారం ఒక్కటే అని తెలియజేయడమే త్రైత సిద్ధాంతం**
**-అధ్యక్షులు రాజు, రాకేష్**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

సోమవారం రోజున త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారి అనుగ్రహంతో మంచిర్యాల టౌన్ ఏసిసి కాలనీలో త్రైత సిద్ధాంత-ప్రబోధ సేవాసమితి హిందూ జ్ఞాన వేదికకి చెందిన లక్షెట్టిపేట్, కొడిమ్యాల్ కమిటీల వారి ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం అనుబంధ గ్రంథాలు పంచడం జరిగింది. త్రిమత ఏకైక గురువు శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబో ధానంద యోగీ శ్వరుల వారు రచించిన ఆధ్యా త్మిక త్రైత సిద్ధాంత గ్రంధాలను ప్రచారం చేశారు. జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అను మూడు ఆత్మల వివరం తెలుసుకోనుట వలన మధ్యాత్మ ఆరాధనతో ధర్మముల స్థాపన జరుగుతుంది. అదే త్రైత సిద్ధాంతం ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. భగవద్గీతలో పురుషోత్తమ ప్రాప్తి యోగ అధ్యాయంలో 16,17 శ్లోకాలు త్రైత సిద్ధాంతానికి ఆధారం అని, త్రైత సిద్ధాంత భగవద్గీత జ్ఞానం ద్వారా సమాజంలో ఉన్న కులమతాలను రూపమా పడానికి, ప్రజల మధ్యలో ఉన్న అసమా నతలను తొలగించడానికి, సర్వమ తాలకు దేవుడు ఒక్కడేనని ప్రజలలో దైవ భక్తిని సెంపొందిం చడానకి దోహదం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం పరబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక లక్షెటిపేట కమిటీ, కొడిమ్యాల్ కమిటీ అధ్యక్షులు సభ్యులు ఆర్.రాజు, రాకేష్, ఎం.రాజు, వేణు, నాగేశ్వరరావు, సాహిత్, ఆకాష్, రాజురవి, దీక్షిత్, రవళి, సంధ్యారాణి, శ్రీదీప్తి, అద్వితీయ శ్రీ, సునీత తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.



# ఉద్యోగులు విధిగా మొక్కలు నాటాలి

శ్రీరాంపూర్, ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్క ఉద్యోగి విధిగా మొక్కలు నాటాలని శ్రీరాంపూర్ జియం బి.సంజీవ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా నిర్వ హిస్తున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం హరితహారం కార్య క్రమంలో భాగంగా ఆర్కే-7 గని ఆవరణలో జియం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల జీవకోటి మనుగడకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిజయం(పర్సనల్) అరవింద్, ఇంచార్జి గ్రూప్ ఏజెంట్ ఏవి ర ఎడ్డి, గని మేనేజర్ సాయి ప్రసాద్, గ్రూప్ ఇంజనీర్ రాజారవి చరణ్, ఆర్కే-5 గని మేనేజర్ అబ్దుల్ ఖదీర్, గుర్తింపు సంఘం ఫిట్ సెక్రటరి మెండే వెంకటి, ఏరియా సెక్రటరీ అశోక్, ఆర్గనైజింగ్ సెక్రటరి రౌతు సత్యనారాయణ, వెంటిలేషన్ ఆఫీసర్ జగదీశ్వర్ రావు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రిజనల్ హెడ్ అపర్ణ రెడ్డి, డిప్యూటి రీజనల్ హెడ్ మురళీ కృష్ణ, అధికారులు, యూనియన్ నాయకులు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**మంచిర్యాల వార్త**

# యోగా దినోత్సవం విజయవంతం చేయాలని వాక్ ఫర్ యోగా

**-మంచిర్యాల యోగా సంస్థల సభ్యులు**

మంచిర్యాల, ప్రభాతవార్త





ఈ నెల 21 నిర్వహించబోయే తొమ్మిదవ అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఉదయం మంచిర్యాల బాలుర పాఠశాల మైదానం నుంచి బెల్లంపల్లి చౌరస్తా వరకు వాక్ ఫర్ యోగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ యోగ డే ఆహ్వాన కరపత్రాలు విడుదల చేస్తూ, యోగా గొప్పతనాన్ని తెలియజేస్తూ, బెల్లంపల్లి చౌరస్తా యందు యోగ సభ్యులు పలు ఆసనాలతో అలరించాయి. అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21 మంచిర్యాల బాలుర మైదానంలో ఉదయం 6 గం॥ల నుంచి ఏడు గంటల 30 నిమిషాల వరకు జరిగే ఈ కర్యక్రమానికి పట్టణ ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని, పలు యోగా సంస్థల సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యోగా గురువులు, సభ్యులు మహిళలు, చిన్నారులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ క్రీడా ప్రాంగణంలో 450 మొక్కలు

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త





తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా హరిత దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ నర్సరీ ముందు గల తెలంగాణ క్రీడా ఆధ్వర్యంలో 450 మొక్కలను నాటారు. అదేవిధంగా డిప్యూటి ఫారెస్ట్ ఆఫీసర్ సంతోష్‌కి ఈ సందర్భంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపలన కమిషనర్ వెంకట్ నారాయణ, మేనేజర్ నాగరాజు, కౌన్సిలన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హరితహారం ద్వారా రాష్ట్రమంతా పచ్చదనంతో కళకళలాడుతుంది

**జిల్లా అదనపు లెక్టర్ చాహత్ బాజ్‌పాయి**

**కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమం ద్వారా గ్రామ స్థాయి నుండి మొక్కలు నాటి సంరక్షించడంతో రాష్ట్రమంతా పచ్చదనంతో కళకళలాడుతుందని, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. సోమవారం తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ హరితోత్సవం కార్యక్రమాన్ని కాగజ్‌నగర్ మండలంలోని కోసిని గ్రామ చెరువు డ్యాం వద్ద నీటి పారుదల శాఖ వారి 5 ఎకరాల స్థలంలో తెలంగాణ దశాబ్ది సంపద వనం కార్యక్రమంలో





భాగంగా 3 వేల 620 మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీనిలో భాగంగా వివిధ రకాల పండ్ల మొక్కలు, కలప జాతి మొక్కలు నాటి గ్రామ పంచాయతీకి సంపద పెంచాలని ఉద్దేశంతో కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ ఏపీడి కుటుంబ రావు, తహసీల్దార్ మునావర్ షరీఫ్,ఎంపీడీఓ గౌరీశంకర్, ఏపీఎం ముక్తేశ్వర్,, సహకార బ్యాంక్ చైర్మన్ ఉమామహేశ్వర్‌రావు, కోసిని సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి , పంచాయతీ రాజ్, గ్రామ పంచాయతీ అధికారులు, ఉపాధిహామీ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ రెసిడెన్షియల్‌లో ఘనంగా హరితోత్సవం

**కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :**





తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరితోత్సవ దినోత్సవాన్ని పురస్కరించుకుని కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ కోయవాగు శివారులో గల తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల కాగజ్‌నర్ బాయ్స్ -2 ఆవరణలో హరితహారం కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాగజ్‌నగర్ మండల తహసీల్దార్ మునవర్ షరీఫ్, పాఠశాల ప్రిన్సిపల్ జబ్బార్, ఆర్ఎల్‌సి శ్రీధర్, విజిలెన్స్ అధికారి తాహిరుద్దీన్, కో ఆర్డినేటర్ రిజ్వాన్ అహ్మద్, చింతగూడ సర్పంచ్ ఆత్రం సజీవ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు సిద్ధిక్, మాజీ ఎంపిటిసి నికూరె నాగేందర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి కుమ్మరి హరీష్, నాయకులు కలీంతో పాటు పలువురు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్ తరాల కోసం ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు ప్రభుత్వం చేపట్టిన తెలంగాణకు హరిత హారం కార్యక్రమంతో రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనం నెలకొందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు బోధనేతర సిబ్బంది దాదాపుగా100 మొక్కలకు పైగా నాటి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని తెలిపారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ,ప్రభాతవార్త :**



గురుకులాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలను ఆకస్మీకంగా తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణ, విద్యార్థుల హాజరు పట్టిక, పాఠశాల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమైనందున విద్యార్థుల హాజరు పూర్తిస్థాయిలో ఉండే విధంగా ఉపాధ్యాయులు కృషిచేయాలని తెలిపారు. విద్యార్థులకు మెనూ



ప్రకారం అందించాలని , విద్యా సంవత్సరానికి అవసరమైన పుస్తకాలను అందించాలని తెలిపారు. పాఠశాలలోఇన తరగతి గదులు, వంటశాల, మూత్రశాలలు, ఆవరణ పరిసరాలలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మున్నూరు కాపులకు ప్రత్యక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :**
మున్నూరు కాపులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర కమిటి పిలుపు మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ హేమంత్ బొర్కడే కి పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఆ సంఘం నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మిట్ట వెంకన్న మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధికంగా మున్నూరు కాపు ప్రజలు ఉన్నారని వారికి అనుగుణంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. అదే విధంగా ప్రతీ ఏడాది 5 లక్షల కోట్ల నిధులు కేటాయించాలని అన్నారు. కాపు విద్యార్థుల కోసం జిల్లా కేంద్రంలో వసతిగృహం ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు గడ్డల సురేష్, మనిగొండ వెంకటేశం, పొలపల్లి గణపతి, అడపా సతీష్, అనిశెట్టి సదాశివ , మెకార్తి శ్రీనివాస్, గడ్డల శంకర్, సైదం సురేష్, బాలదారపు మధుకర్, సత్తయ్య, తదితరులు పాల్గొ న్నారు.



## కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# వైశ్య లైమ్‌లైట్ అవార్డుకు రాచకొండ నాగేశ్వర్‌రావు ఎంపిక

**కాగజ్‌నగర్ టౌన్,ప్రభాతవార్త :**



తెలంగాణ ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు కలిపి వాసవి గ్రూప్ ద్వారా ఆర్యవైశ్యుల్లో సామాజిక సేవా దృక్పథంతో పనిచేసిన వారికి ప్రతీ ఏటా ఇచ్చే లైమ్ లైట్ అవార్డుకు కాగజ్‌నగర్‌కు చెందిన రాచకొండ నాగేశ్వర్‌రావు ఎంపికయ్యారు. మే నెల నుండి ప్రారంభమైన ఆన్‌లైన్ ఓటింగ్ శనివారం సాయంత్రంతో ముగిసింది. 1994లో ఏర్పాటు చేసిన వాసవి గ్రూప్ ద్వారా లైమ్ లైట్ అవార్డు ఇస్తుండడంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా మారింది. ఈ అవార్డు కోసం వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రధాన కార్యదర్శి ఇరుకుల్ల రామకృష్ణ, కాగజ్‌నగర్‌కు చెందిన వాసవి ఆర్గనైజేషన్, వాసవి పరిణయ వేదిక, వాసవి మాత వ్రత కల్ప ప్రచార కర్త రాచకొండ నాగేశ్వర్‌రావు 3000 పైగా ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. శ్రీ వాసవి గ్రూప్ నుండి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. సామాజిక సేవలో నిమగ్నమైన రాచకొండ నాగేశ్వర్‌రావు లైమ్ లైట్ అవార్డుకు ఎన్నిక కావడం పట్ల కాగజ్‌నగర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం హర్షం వ్యక్తం చేసింది.

# పద్మశాలీలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలి

**కాగజ్‌నగర్ టౌన్,ప్రభాతవార్త :**



కాగజ్‌నగర్ పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో పద్మశాలీ ముద్దుబిడ్డ కొంగసత్యనారాయణ బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితులైన సందర్భంగా సోమవారం వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ పట్టణ పద్మశాలీ సేవా సంఘం అధ్యక్షుడు దాసరి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కొంగ సంపత్‌కుమార్, గౌరవ అధ్యక్షులు బూర సమస్మయ్య, వార్డు ఇంచార్జి సింగం శ్రీనివాస్, కుల బాంధవులు, తదితరులు పాల్గొన్నారు.

# గుండె పోటుతో ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ మృతి

**ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :**



కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఏఆర్ హెడ్ క్వార్టర్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న వినోదక్‌కుమార్ రాత్రి గుండెపోటుతో మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. 1996 బ్యాచ్‌కు చెందిన బి. వినోద్‌కుమార్ (52) హెచ్‌సి2114 గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఆయన ఆదివారం రాత్రి గుండెపోటు రాగా, ఆసుపత్రికి తీసుకెళ్తున్న సమయంలో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ కుటుంబ సభ్యులకు తన ప్రఘాడ సానుభూతి ప్రకటించారు. తక్షణ సహాయం కింద కుటుంబ సభ్యులకు అంత్యక్రియల నిమిత్తం రూ. 20 వేలు జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు, రిజర్వ్ ఇన్స్పెక్టర్‌లను ఆదిలాబాద్ పంపించడం జరిగిందన్నారు. కుటుంబ సభ్యులకి ఎటువంటి సహాయం కావాలన్నా జిల్లా పోలీస్ యంత్రాంగం ఎళ్లవేళ్లలా అందుబాటులో ఉంటుందని తెలియజేశారు.

# పార్టీలు వేరు కావచ్చు.. అభివృద్ధి చేయడమే మా లక్ష్యం

**-ఎంపీ, ఎమ్మెల్యే, జడ్పీటీసీ**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:





రైతుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని ఎంపీ సోయం బాపురావు, ఎమ్మెల్యే రాథోడ్ బాపురావులు అన్నారు. తలమడుగు మండలంలోని రుయ్యాడి గ్రామంలో పలు కుల సంఘాల భవనాలను ఎంపీ, ఎమ్మెల్యే, జడ్పీటీసీ ప్రారంభించారు. ముందుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో కట్టించిన రైతు వేదికను ఎంపీ, ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. రైతులకు అండగా ఉంటామని ఎంపీ, ఎమ్మెల్యేలు అన్నారు. అనంతరం అదే గ్రామంలో అంబేద్కర్ భవనాన్ని ప్రారంభించి పాఠశాలలో మన ఊరు మనబడి కార్యక్రమంలో పాల్గొని, పద్మశాలి భవనం, రెడ్డి భవనం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. అంబేద్కర్ అడుగుజాడలోలన ప్రతి ఒక్కరూ నడవాలని కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పోతారెడ్డి, ఎంపీటీసీ సుష్మిత రమేశ్‌రెడ్డి, ఎంపీపీ కళ్యాణం లక్ష్మీ రాజేశ్వర్, జడ్పీటీసీ గణేష్‌రెడ్డి, ఎంపీడీఓ రమకాంత్, బోథ్ అధికార ప్రతినిధి కిరణ్‌కుమార్, బీఆర్ఎస్ కన్వీనర్ వెంకటేష్, రైతుబంధు అధ్యక్షులు జీవన్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, డీఎస్‌పీ రాష్ట్ర నాయకులు గణేష్, మహరాజ్ ఎంపీటీసీ చంటి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, గంగాధర్, ప్రకాష్, నర్సిములు, అశోక్, రఫీక్, నగేష్, సుదర్శన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రాంబాయి, పల్లవి, నాయకులు పాల్గొన్నారు.

# చెట్లు జీవనానికి ఆధారం.. వాటిని సంరక్షించుకోవాలి

**-ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు**

నేరడిగొండ, ప్రభాతవార్త:

చెట్లు జీవనానికి ఆధారం.. వాటిని సంరక్షించుకోవాలని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. నేరడిగొండ మండల నుంచి బోథ్ ఎక్స్ రోడ్డు అర్బన్ పార్క్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు మాట్లాడుతూ చెట్లు జీవనానికి ఆధారం వాటిని సంరక్షించుకోవాలన్నారు. ఈతొమ్మిదేళ్లలో హరితహారం ఫలితాలు చాలా ఉన్నాయన్నారు. అటవీశాఖ అధికారులు మట్లాడారు. ఇప్పటి దాకా ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 4.639 మొక్కలు నాటామని, జిల్లా వ్యాప్తంగా 520 నర్సరీలు ఏర్పాటు చేశామని వివరించారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ అనిల్‌జాదవ్, ఎంపీపీ రాథోడ్ సజన్, ఏఎంసీ చైర్మన్ బోథ్ రుక్మన్‌సింగ్, నేరడిగొండ ఎంపీడీఓ అబ్దుల్ సమాద్, సబ్ డీఎఫ్ఓ బర్నోబా, ఎఫ్ఆర్ఓ గణేష్, ఎఫ్‌బీఓలు బీమ్‌జి నాయక్, రాజేందర్, రామ్, పంచాయతీ సెక్రటరీలు, సర్పంచులు పాల్గొన్నారు.



## అక్రమ గోవుల రవాణా అరికట్టాలని వినతి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తలమడుగు పోలీసు స్టేషన్‌లో హిందూ వాహిని తలమడుగు శాఖ ఆధ్వర్యంలో గోవుల అక్రమ రవాణా అరికట్టాలని ఎస్సై అప్పారావుకి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా హిందూ వాహిని కార్యకర్తలు మాట్లాడుతూ రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా అక్రమ గోవుల రవాణాపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రధాన కూడలి వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని మండల అధ్యక్షులు గజానంద్ గో రక్ష ప్రముఖ్ సాయికుమార్, కార్యకర్తలు, ప్రభాష్ పాల్గొన్నారు.

## ఘనంగా హరిత దినోత్సవం

బోథ్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం హరిత దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిషత్ కార్యాలయంలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఎంపీపీ తుల శ్రీనివాస్ మాట్లాడుతూ మొక్కలు నాటి పర్యాపరణాన్ని సంరక్షించాలన్నారు. ఈకార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది ఎంపీడీఓ, ఎంపీఓ, ఏపీఓ , బోథ్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు బండారి శ్రీధర్‌రెడ్డి, ఆయా గ్రామ సర్పంచ్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

బోథ్, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను బోథ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక నాయకులు కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశంలో మెజార్టీ స్థానాలు గెలవబోతున్నామని, ఈసందర్భంగా తెలియజేశారు. ఈకార్యక్రమంలో నియోజక వర్గ కో ఆర్డినేటర్ పసుల చంటి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రపుల్‌రెడ్డి, మండల కన్వీనర్ మహేందర్, సోషల్ మీడియా కన్వీనర్ రమేశ్ పాల్గొన్నారు.

## లబ్దిదారులకు చెక్కులు అందజేత

బోథ్, ప్రభాతవార్త:



మండలంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కేశవ్‌గూడ, కుచులాపూర్ గ్రామాలకు చెందిన కోవా భీంరావు, గ్రామ చిన్నయ్య లబ్దిదారులకు సోమవారం సీఎం రిలీఫ్ ఫండ చెక్కులను ఎంపీపీ తుల శ్రీనివాస్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బండారి శ్రీధర్‌రెడ్డి అందజేశారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ వార్త

మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## బాధిత కుటుంబానికి పరామర్శ

ఉట్నూర్, ప్రభాతవార్త:



మండలంలోని శ్యాంపూర్ గ్రామంలో గత 4రోజుల క్రితం మక్కల రవళిక (18) బలన్మరణం చేసుకోగా ఆ కుటుంబం తీవ్ర విషాదంలో ఉన్న విషయం తెలుసుకున్న ఉట్నూర్ ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు సోమవారం మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ రషీద్, స్థానిక సర్పంచ్ గుండాల మల్లిక, కాటం రమేశ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జవ్వాద్ అన్సారి, మండల ఉపాధ్యక్షులతో కలిసి ఇంటి వెళ్లారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించిన ఉపాధ్యాయులు

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల భాగంగా నిర్వహించిన హరితహార డ్రాయింగ్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన పిట్టబొంగరం దిశా మోడల్ స్కూల్ విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సర్టిపికెట్లతో పాటు బహుమతులు అందజేశారు. ఈనెల 16న తేదీన నిర్వహించిన డ్రాయింగ్ పోటీల్లో విద్యార్థులు పాల్గొని సీహెచ్ పవిత్ర ప్రథమ, సీహెచ్ దమ్ము, ద్వితీయ సంధ్యారాణి, తృతీయ నవ్యశ్రీ, చతుర్ద స్థానాలలో ప్రతిభ కనబర్చారు. ఈ పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను గ్రామ సర్పంచ్ గంగాజకు, ఎఫ్‌బీఓ స్వాతి, పాఠశాల ఉపాధ్యాయులు రవిబాయి, శివాజీ, జైవంత్, గ్రామస్తులు అభినందించారు.

## ప్రజల సొమ్మును వాడుకున్న బీజేపీ ఎంపీపై చర్యలు తీసుకోవాలి

**-సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ప్రజా సంక్షేమం కోసం కేంద్రం కేటాయించే ఎంపీ నిధులను తన సొంత ఇంటి నిర్మాణానికి, కొడుకు పెండ్లికి వాడుకున్నానని స్వయానా ఎంపీ సోయం బాపురావు అంగీకరించినందున ఆయనపై చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ డిమాండ్ చేశారు. పక్క పార్టీల ప్రజాప్రతినిధులపై ఈడీ, సీబీఐ దాడులు చేయిస్తున్న కేంద్రం సొంత పార్టీ ఎంపీపై ఎలాంటి చర్యలు తీసుకుంటుందని ప్రశ్నిస్తున్నారు. ఎంపీ ల్యాడ్స్ నిధులు ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి ఖర్చు చేయాలి, ఎంపీలు సొంతానికి వాడుకోవడానికి కాదు. ప్రజల డబ్బును ఈవిధంగా దుర్వినియోగం చేయడం క్షేమించరాని నేరమన్నారు.

# ఆర్టీసి ప్రైవేటు డ్రైవర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలోని ఆర్టీసిలో పనిచేస్తున్న ప్రైవేటు డ్రైవర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని ఏఐటీయూసి జిల్లా ప్రధాన కార్యదర్శి భోగె ఉపేందర్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని ఎస్టీయూ భవన్‌లో ఏఐటియూసి అనుబంధ సంఘం ఆర్టీసి ప్రైవేటు హైర్ బస్ డ్రైవర్ల యూనియన్ ఆసిఫాబాద్ డిపో కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భోగే ఉపేందర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు ఆర్టీసి



ప్రైవేటు డ్రైవర్ల అందరిని పర్మనెంట్ చేయాలని అన్నారు. ఆర్టీసి సంస్థల్లో సుమారుగా 4000 మంది ప్రైవేటు డ్రైవర్లఉ పనిచేస్తున్నారని, వీరంతా చాలీ చాలని వేతనాలు తీసుకుంటూ ఆర్టీసి సంస్థ అభివృద్ధి చెందడంలోను ఆర్టీసికి లాభాలు రావడంలోనూ అత్యంత కీలకపాత్ర పోషిస్తున్నారి అన్నారు. ఇప్పటికైనా ప్రైవేటు డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి ప్రైవేటు బస్ డ్రైవర్స్ యూనియన్ (ఏఐటీయూసి) అధ్యక్షులు మధుసూధన్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాలేష్‌కుమార్, జాయింట్ సెక్రటరి తాజ్ మియా, కోశాధికారి సాయికృష్ణ సభ్యులు గణేష్, సోమా విజయ్, హైదర్ ఖాన్, రాజశేఖర్, కిరణ్, మల్లేష్, సాజీద్, శ్యాంప్రకాష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలల్లో జోరుగా హరితోత్సవం

ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :



కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో సోమవారం ఘనంగా హరితోత్సవం నిర్వహించినట్లు జిల్లా మాధ్యమిక విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ తెలిపారు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఇంటర్మీడియెట్ విద్యాశాఖ ఆధ్వర్యంలో హరితోత్సవ కార్యక్రమం అన్ని కళాశాలల్లో నిర్వహించబడిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 11 ప్రభుత్వ, 6 ప్రైవేటు కళాశాలల్లో హరితోత్సవం నిర్వహించబడిందని, ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికి ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని ఉత్సహంగా మొక్కలు నాటి, నీరందించారన్నారు. ఈ సందర్భంగా డీఐఈఓ మాట్లాడుతూ మొక్కలు నాటడం ఒక పుణ్యకార్యమని, మొక్కలు నాటిన వారు రాబోయే తరానికి ఆక్సిజన్‌ను అందించి మేలు చేసిన వారతవుతారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని కళాశాలల్లో ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో మొక్కలు నాటి హరితోత్సవాన్ని ఘనంగా జరుపుకున్న అధ్యాపకులను, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత నివేదికలను ఉన్నతాధికారులకు పంపించినట్లు తెలిపారు.

## వంజిరి గ్రామ పంచాయతీకి ఉత్తమ అవార్డు

కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :



హరితహారం కార్యక్రమంలో భాగంగా కాగజ్‌నగర్ మండలంలోని వంజిరి గ్రామ పంచాయతీ ఉత్తమ అవార్డుకు ఎంపికైనట్లు ఆ గ్రామ సర్పంచ్ ముంజం రమేష్ తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన హరితోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అటవీశాఖ మంత్రి వర్యులు అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి , హోంశాఖ మంత్రి వర్యులు మహమూద్ అలీ చేతుల మీదుగా ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డును గ్రామ సర్పంచ్‌కు అందించారు. పంచాయతీలో హరితహారం కార్యక్రమం ద్వారా బృహత్తర పల్లె ప్రకృతి వనం, గ్రామప్రకృతి వనం, చెరువు కట్టలు, ఆయా స్థలాల్లో మొక్కలు నాటడంతో పాటు అధిత్యకంగా మొక్కలను సంరక్షించినందుకు గాను ఉత్తమ పంచాయతీగా ఎంపికైనట్లు సర్పంచ్ తెలిపారు. జిల్లాలో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపిక కావడం ఆనందగా ఉందని అన్నారు.

## మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### ... మున్నూరు కాపుల డిమాండ్

చింతలమానేపల్లి ,ప్రభాతవార్త :



మున్నూరు కాపు కులస్తులంగా ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతీ ఏడాది రూ. 5 వేల కోట్ల నిధులు కేటాయించాలని కోరుతూ మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మస్కుర్ అలీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసిలకు అందజేసే రూ. 1లక్షల సాయం పథకంలో మున్నూరు కాపులకు అందజేయాలని కోరారు. రాష్ట్రంలో 40 లక్షల మంది ఉన్న మమ్ములను గుర్తించి విధాన సహాయ సహకారాలు అందించాలని డిమాండ్ చేశారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు బాల్దారపు రాజన్న, మాజీ ఉప సర్పంచ్ ఉప్పుల మహేష్, గోలెం రాజన్న, బండి మహేష్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కెరమెరిలో ఘనంగా హరితోత్సవం

కెరమెరి,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం కెరమెరి మండలంలో నిర్వహించిన హరితోత్సవం కార్యక్రమంలో ఎంపీపీ పెందూర్ మోతిరావు పాల్గొని మొక్కలె నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారం కార్యక్రమం మనకు ఎంతో మంచిదని ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి వాటిని జాగ్రత్తగా సంరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దుర్పతబాయి, స్థానిక సర్పంచ్ బయనబాయి, ఎంపిడిఓ సత్యనారాయణగౌడ్, ఎంపిఓ సుదర్శన్, ఎంపిటిసి ఇఫ్తెకర్, ఫారెస్టు బీట్ ఆఫీసర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉత్తం నాయక్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

జైనూర్,ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం జైనూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుమ్రం కోటేష్ ముఖి ఆధ్వర్యంలో నాయకులు నిర్వహించారు. కేక్‌కట్ చేసి ఒకరికొక్కరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ రాహుల్ గాంధీ ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి ఏజెన్సీ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడానికి ఎంతో కృషిచేస్తున్నారని ఆయన చేస్తున్న సేవలు పార్టీకి ఎంతో అండగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దండుగుల మహేష్, బాబు పట్టణ అధ్యక్షులు తుంరం కోటేష్, నాయకులు బాబు పట్టాన్, ఇస్లాం, భుజంగరావు, వాసిం, గఫార్, సాజీద్, తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలి

కాగజ్‌నగర్ టౌన్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో పద్మశాలీ ముద్దుబిడ్డ కొంగసత్యనారాయణ బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితులైన సందర్భంగా సోమవారం వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ పట్టణ పద్మశాలీ సేవా సంఘం అధ్యక్షుడు దాసరి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కొంగ సంపత్‌కుమార్, గౌరవ అధ్యక్షులు బూర సమస్మయ్య, వార్డు ఇంచార్జి సింగం శ్రీనివాస్, కుల బాంధవులు, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు కురవాలని కప్పతల్లి ఆట

ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :

వర్షాలు కురవాలని రైతులు సుఖసంతోషాలతో ఉండాలని ఆసిఫాబాద్ అగ్రికల్చర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కప్పతల్లి ఆట ఆడారు. సోమవారం జిల్లా కేంద్రంలోని స్థానిక గాంధీ చౌక్ వద్ద అగ్రికల్చర్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ విత్తనాలు విత్తుకునే సమయం దాటి దాదాపు 15 రోజులు గడస్తున్న ఇంకా వరుణుడు కరునించక రైతులు అల్లాడి పోతున్నందున సమృద్ధిగా వర్షాలు పడి పంటలు పడాలని రైతులు సుఖ సంతోషవాలతో ఉండాలని ఈ ఆటను ఆడినట్లు తెలిపారు. ఈ కప్పతల్లి ఆట ఆడితే వర్షాలు కురు స్తాయని సంప్రదాయం ఉందని, ఈ నేప థ్యంలో ఆట ఆడుతూ ఆసిఫాబాద్ పట్టణ వీధుల్లో ప్రదర్శనగా తిరిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ అగ్రికల్చర్ ఆసోసియేషన్ అధ్యక్షుడు కవ్వాల మహేందర్, ప్రధాన కార్యదర్శి కొందపత్తి తిరుపతి, ఉప అధ్యక్షుడు ఇరుకుల్ల సునిల్ , నాయకులు బట్టుపల్లి సంతోష్, కవ్వలసురేష్, పులి రమేష్, ఆవిడపు ప్రణయ్, వైరగడే ఆనంద్, సీడ్ మరియు ఫెస్టిసైట్ ఎంప్లాయిస్ పాల్గొన్నారు.



## పునికికర్ర కొయ్యబొమ్మల అభివృద్ధికి దోహదపడుతుంది

### -పునికి వనం హరితోత్సవంలో పాల్గొన్న కలెక్టర్,

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా హరితహారం కార్యక్రమాన్ని పురస్కరించుకుని మామడ మండలంలోని లింగాపూర్ గ్రామంలో సోమవారం పునికి వనంలో హరితోత్సవాన్ని ఘనంగా నిర్వహించారకు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, జడ్పి చైర్‌పర్సన్ విజయలక్ష్మి రాంకిషన్‌రెడ్డి, డిఎఫ్‌వో సునీల్‌లు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హరితహారం ద్వారా రాష్ట్రంలో అడవుల శాతం పెరిగిందని అన్నారు. లింగాపూర్ గ్రామంలో పునికి వనాన్ని ఏర్పాటుచేయడం ద్వారా జిల్లాలోని కొయ్యబొమ్మల పరిశ్రమ మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. పునికి కర్ర కొరత వల్ల జిల్లాలోని నకాషీలు హైదరాబాద్ వంటి ప్రాంతాలకు వలసవెళ్లిపోతున్నారని, దీనిని నివారించాలంటే పునికివనం అభివృద్ధి చేసుకోవడం ఎంతో ముఖ్యమని అన్నారు. ఈ పునికివనం అభివృద్ధిలో భాగంగా లింగాపూర్ గ్రామాన్ని ఎంచుకోవడం గ్రామస్థులకు ఎంతో ఆనందాన్నిస్తుందని పేర్కొన్నారు. చెట్లు లేనిదే మానవాళి మనుగడ లేదని, అందువల్ల చెట్లను విధిగా తమ బాధ్యతగా భావించి అందరూ చెట్లు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డివో పిడి విజయలక్ష్మి, స్థానిక సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతీ ఇంటింటికి కేంద్ర ప్రభుత్వ పథకాలను తీసుకువెళ్లాలి



నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : ప్రతీ ఇంటింటికి కేంద్ర ప్రభుత్వ పథకాలను తీసుకువెళ్లాలని, దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ 9 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం రోజు నిర్మల్ జిల్లా కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో టిఫిన్ బైటాక్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆదిలాబాద్ పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తల ఇండ్ల నుంచి తయారుచేసి తీసుకువచ్చిన అల్పాహారాలను ఆరగించడం జరిగింది. అనంతరం మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు గీతామూర్తి మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ఒకేచోట అందరం సహపంక్తి భోజనం చేయడం, నరేంద్రమోడీ సూచనమేరకు చేయడం జరిగిందన్నారు. పార్టీ గెలుపునకు ప్రతీ కార్యకర్త ప్రతీ ఇంటింటికి కేంద్ర ప్రభుత్వ పథకాలను తీసుకువెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఇంచార్జి రావుల రాంనాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు మెడిసెమ్మ రాజు, సామ రాజేశ్వర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అలివేలు మంగ, కమల్ నయన్, జిల్లా కార్యదర్శి శ్రావణ్‌రెడ్డి, దళితమోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు రజిని వైద్య, బీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొన్నం నారాయణ గౌడ్, దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బరుకుంట నరేంధర్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలేటి లింగారెడ్డి, మండల అధ్యక్షులు మేక ప్రేమ్ కుమార్, శైలేష్, లింగారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ ఆనంద్, అశోక్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## సామాన్య ప్రజల సమస్యలను
## వెంటనే పరిష్కరించాలి

**- జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నాణ్యమైన పోలీసు వ్యవస్థను జిల్లా ప్రజలకు అందించి, వారితో స్నేహభావంగా మెసులుకోవాలని, పోలీసు గౌరవం మరింత పెంచేవిధంగా కృషిచేయాలని జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ప్రజాఫిర్యాదుల విభాగాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఆర్జీదారులు తమ ఫిర్యాదులను జిల్లా ఎస్పీకి సమర్పించారు. అనంతరం జిల్లా ఎస్పీ వారిని ఆప్యాయంగా పలకరించి ఓపిగ్గా సమస్యలను తెలుసుకుని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఆదేశించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు పోలీసులు అండగా ఉండాలని, వారితో స్నేహభావంగా మెసులుకోవాలని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపట్ల కఠినంగా చట్టరీత్యా చర్యలుంటాయని సూచించారు. పోలీసుల సహాయం కావాలనుకునేవారు నిర్భయంగా పోలీస్‌స్టేషన్‌కు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. అనుమానస్పద వ్యక్తులు కనబడినా, సంఘ వ్యతిరేక చర్యలు జరుగుతున్నాయని దృష్టికి వస్తే వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేయాలని, లేదా జిల్లా వాట్సప్ నెంబర్ 8712659599 కు సమాచారం అందించాలని అన్నారు.

## హరిత ఉత్సవంలో పాల్గొన్న
## ఎమ్మెల్యే రేఖా, అధికారులు

ఖానాపూర్, ప్రభాతవార్త :



ఖానాపూర్ నియోజకవర్గ కేంద్రంలో అర్బన్ పార్కులో అటవీ అధికారులు నిర్వహించిన దశాబ్ది వేడుకల్లో ఎమ్మెల్యే ఆజ్మీరా రేఖాశ్యామ్ నాయక్, పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అటవీ అధికారులు ఏర్పాటుచేసిన అర్బన్ పార్కులోని సఫారిలో తిరుగుతూ పార్కు అందాలను, వన్యప్రాణులను చూసి ఆనందించారు. అనంతరం మొక్కలను నాటి నీరుపోశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో హరిత విప్లవంతో సీఎం కేసీఆర్ ప్రతీ పల్లె పచ్చని తోరణాల్ల తయారయ్యాయని, అడవుల సంరక్షణతో వన్యప్రాణుల సంఖ్య పెరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మోహిద్, మున్సిపల్ వైస్ చైర్మెన్ ఖలీల్, గజేంధర్, ఫారెస్ట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కొరకే తన జీవితాన్ని అంకితం చేసిన
## గొప్ప నాయకుడు కటకం సుదర్శన్

**-మాజీ ఎంపీ గడ్డం వివేక్ వెంకటస్వామి**

బెల్లంపల్లి, ప్రభాతవార్త



సీపీఐ మావోయిస్టు పార్టీలో అనేక దశాబ్దాల పాటు పని చేసి ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యునిగా పని చేసి ప్రజల కోసం తన ప్రాణాలు అర్పించిన గొప్ప నాయకుడు కటకం సుదర్శన్ అని బిజేపి జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎంపీ గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని కన్నాలబస్తీలో కటకం సుదర్శన్ సోదరుడు కటకం సతీష్ ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇంటి ఆవరణలో గల సుదర్శన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సుదర్శన్ జీవితాన్ని ప్రలకే అంకితం చేసిన గొప్ప నాయకుడిని కొనియాడారు. వివేక్ వెంట బిజేపి డిస్ట్రిక్ జనరల్ సెక్రటరీలు మునిమంద రమేష్, అందుగుల శ్రీనివాస్, బెల్లంపల్లి టౌన్ ప్రెసిడెంట్ కోడి రమేష్, డిస్ట్రిక్ వైస్ ప్రెసిడెంట్లు పుల్గం తిరుపతి, బొమ్మెన హరీష్ గౌడ్, సీనియర్ లీడర్లు రెవెల్లి రాజలింగు, సబ్బని రాజనర్సు, ముడిమడుగుల శ్రీనివాస్, రాచర్ల సంతోష్, పీక లక్ష్మణ్, ఎరుకల శ్రీనివాస్, జీదుల రాములు, కోయిల్కార్ గోవర్ధన్, సునాల్, కొప్పిరాల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వినియోగాన్ని నిర్మూలించాలి

**-శ్రీరాంపూర్ జియం బి.సంజీవ రెడ్డి**

శ్రీరాంపూర్, ప్రభాతవార్త



బావి తరాలకు సంకటంగా మారిన ప్లాస్టిక్‌ను నిర్మూలించాలని శ్రీరాంపూర్ జియం బి.సంజీవ రెడ్డి పిలుపు నిచ్చారు. సోమవారం గుడిపెల్లి గ్రామంలో ప్లాస్టిక్ దుష్పరిణామాల పై నిర్వ హించిన అవగాహన కార్య క్రమంలో శ్రీరాంపూర్ జియం సంజీవ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రోజు రోజుకు పెరుగుతున్న వాతావరణ కాలుష్యం, ప్లాస్టిక్ వినియోగం గ్లోబల్ వార్మింగ్, అకాల వర్షాలు, తుఫాన్లు, సునామీలకు కారణమవుతున్నాయని అన్నారు. పర్యావరణానికి పెను ప్రమాదంగా మారిన ప్లాస్టిక్‌ను ప్రతి ఒక్కరూ స్వచ్ఛందగా నిషేధించాలని, గ్రామాల నుండి మార్పు మొదలైనప్పుడు పూర్తిస్థాయిలో సత్ఫలితాలు సాధ్యమని అన్నారు. ఆర్కే 5 కళాకారుల బృందం ప్లాస్టిక్ అనర్ధాల పై పాటలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా గుడిపెల్లి గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఏరియా వైస్ ప్రెసిడెంట్ కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, గుడిపెల్లి గ్రామ సర్పంచ్ తిరుపతి, డిజియం(పర్సనల్) అరవింద్ రావు, ఆర్కే 5,6 గ్రూప్ ఏజెంట్ ఏవి రెడ్డి, క్వాలిటి మేనేజర్ వెంకటేశ్వర్ రెడ్డి, కమ్యూనికేషన్ ఆఫీసర్ కాంతారావు, ఎన్విరాన్మెంటల్ ఆఫీసర్ హనుమాన్ గౌడ్, గని మేనేజర్ అబ్దుల్ ఖధీర్, గ్రూప్ ఇంజనీర్ వీరన్న, రక్షణ అధికారి శివయ్య, సంక్షేమ అధికారి రణదీప్, ఫిట్ సెక్రటరీ మహేందర్ రెడ్డి, యూనియన్ల ప్రతినిధులు, సూపర్‌వైజర్లు, మైనింగ్ స్టాఫ్ పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఈద్గా ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు
## మంజూరు చేసిన ఎమ్మెల్యే

**-ఘనంగా సన్మానించిన జమా మసీదు కమిటీ సభ్యులు**

నేరడిగొండ, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలల్లో భాగంగా సోమవారం హరితోత్సవ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రానికి విచ్చేసినా బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావును జమా మసీదు కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మండల కేంద్రంలోని ఈద్గాలో ప్రహరి గోడ నిర్మాణానికి ఎమ్మెల్యే నిధులలో నుంచి రూ.12లక్షలు మంజూరు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. తప్పకుండా మరిన్ని నిధులు మంజూరయ్యే విధంగా చూస్తానని హామీఇచ్చారు. ఈకార్యక్రమంలో జామా మసీద్ కమిటీ అధ్యక్షులు షేక్ వాజిద్, ఉపాధ్యక్షులు సయ్యద్ సబీర్, హాజీ యూసుఫ్; సయ్యద్ అహ్మద్, హాఫీజ్ మొక్తార్, షేక్ అర్షద్, అఖిల్ పాల్గొన్నారు.

## పాఠశాల ముందే బెల్ట్ షాపు

**-చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు**

బోథ్, ప్రభాతవార్త:



బోథ్ మండలంలోని మర్లపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల క్రీడా ప్రాంగణం ముందే బెల్ట్ షాపు వెలిసింది. చదువుకునే విద్యార్థులు పాఠశాలకు రాకపోకలు కొనసాగిస్తు ఉంటారు. దీంతో చదువుకునే విద్యార్థులు చెడువ్యాసనాలకు అలవాటు పాడే అవకాశం ఎక్కువ. కాగా పాఠశాల క్రీడా ప్రాంగణం ముందే బెల్ట్‌షాపు ఉన్నందున మద్యం ప్రియులు మద్యం సేవించి క్రీడా ప్రాంగణంలో తిరిగే అకతాయిలు ఉంటారు. విద్యార్థుల సైతం లేని లోచనలకు గురి చేసే అవకాశం ఎక్కువ. గ్రామాభివృద్ధి కోసం తీసుకున్న నిర్ణయాలు విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేసేలా ఉన్నా ఈ బెల్ట్‌షాపులను మూయించే విధంగా చూడాలి. ఒకప్పుడు పర్మిట్ ఉన్న వైన్స్‌షాపుల సైతం గ్రామస్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి. ఊరు చివరన ఉండేవి ఇప్పుడు ఏమి లేవు. కాక చిన్న చిన్న పల్లెటూర్ల నుంచి పట్టణాల వరకు వాడవాడనా బెల్ట్ షాపులు వెలుస్తున్నాయి. ఇలా ఇష్టారాజ్యాంగా ఎక్కడపడితే అక్కడ మద్యం షాపులు నడిపిస్తున్న ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు ఇకనైనా విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసేలా మర్లపల్లి ప్రభుత్వ పాఠశాల క్రీడా ప్రాంగణం ముందు వెలసిన బెల్ట్ షాపును మూయించి విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు తోడ్పాడాలి.

## రెండవ విడత గొర్రెల పంపిణీ
## వెంటనే ప్రారంభించాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వ గొల్ల కురుమలకు రెండో విడత గొర్రెల పంపిణీ త్వరగా ప్రారం భించాలని తలమడుగు గొర్రెల కాపర్ల సహకార సంఘాల మండల అధ్యక్షులు మేకల రవికాంత్ యాదవ్ అన్నారు. సోమవారం తలమడుగు మండల కేంద్రంలోని తహసీల్దార్‌కు గొర్ల పంపిణీ త్వరగా ప్రారంభించాలని కోరుతూ గొర్రెల కాపలా సహకార సంఘాలు, యాదవ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పథకానికి లబ్దిదారుల నుంచి డీడీలు కట్టించి సంవత్సరమవుతున్న ఇప్పటి వరకు పంపిణీ చేయడం లేదని, త్వరగా పంపిణీ చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు మల్లయ్య, పిడుగు వెంకన్న, శ్రీకాంత్, నర్సయ్య పాల్గొన్నారు.